ప్రశాంతంగా పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు

ప్రజాశక్తి-కాకినాడ

పదో తరగతి అడ్వాన్సు సప్లిమెంటరీ పరీక్షల్లో భాగంగా సోమవారం తెలుగు పేపర్ పరీక్ష, కాంపోజిట్ తెలుగు పేపర్-1 నిర్వహించినట్లు డిఇఒ రమేష్ తెలిపారు. తాను 2 పరీక్షా కేంద్రాలను, అసిస్టెంట్ కమిషనర్ 5 పరీక్షా కేంద్రాలను, తనిఖీ అధికార్లు 8 పరీక్షా కేంద్రాలును తనిఖీ చేశారన్నారు. మొత్తం 1,573 మంది విద్యార్థులకు గాను తెలుగు పేపర్, కాంపోజిట్ తెలుగు పేపర్-1 పరీక్షకు 1,193 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. తెలుగు పేపర్ పరీక్ష, కాంపోజిట్ తెలుగు పేపర్-1 అన్ని పరీక్షా కేంద్రాల్లో ప్రశాంతంగా నిర్వహించామన్నారు. ఓపెన్ స్కూల్ పదో తరగతి అడ్వాన్సు సప్లిమెంటరీ పరీక్షల్లో భాగంగా సోమవారం హిందీ పరీక్ష నిర్వహించామని తెలిపారు.

జనసేన ఖాతాలోకి మరో కీలక పదవి

- డిసిసిబి ఛైర్మన్‌గా తుమ్మల బాబు
- అసంతృప్తిలో టిడిపి నేతలు
- పదవులు రాక భంగపాటు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

కూటమి నేతలు పొత్తులో భాగంగా పలు నామినేటెడ్ పదవులను పంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయా పదవులపై కొందరు నేతలు ఎన్నో ఆశలు పెట్టుకుంటున్నారు. పార్టీ కోసం కష్టపడుతున్నామని ఎప్పటికైనా అధిష్టానం గుర్తిస్తుందనే నమ్మకంతో సాగుతున్నారు. ఈ నేపథ్యంలోనే డిసిసిబి పదవి చాన్స్ కోసం టీడీపీ సీనియర్ నేతలు ఎదురు చూశారు. అయితే అనూహ్యంగా ఆ పదవిని పెద్దాపురం నియోజకవర్గానికి చెందిన తుమ్మల రామస్వామి (బాబు)కి జనసేన అధిష్టానం కట్టబెట్టింది. పెద్దాపురం నియోజకవర్గ జనసేన టికెట్ ఆశించి భంగపడిన ఆయనను బుజ్జగించిన అధిష్టానం పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షునిగా అవకాశం ఇచ్చింది. మరోవైపు కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) ఛైర్మన్ పదవిని కూడా కట్టబెట్టింది. తాజాగా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ (డిసిసిబి) ఛాన్స్ కూడా ఆయనకే ఇచ్చింది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని ఈ పదవి కూడా జనసేన ఖాతాలో పడడంతో డిసిసిబి పదవి ఆశించిన పలువురు టిడిపి నేతలు తీవ్ర అసంతప్తిని వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అధిష్టానం పై మండిపడుతున్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన మెట్ల రమణబాబు ఆది నుంచీ టిడిపిలో కొనసాగుతున్నారు. కొన్నేళ్లుగా ఆయన డిసిసిబి ఛైర్మన్ పదవి కోసం ఎదురు చూస్తున్నారు. మాజీ మంత్రి మెట్ల సత్యనారాయణ కుమారుడుగా రమణబాబు పార్టీ అధికారంలో లేనప్పుడు కూడా పార్టీనే అంటి పెట్టుకుని ఉన్నారు. ఈ నేపథ్యంలో ఛైర్మన్ ఛాన్స్ తనకే దక్కుతుందని ఎన్నో ఆశలు పెట్టుకున్నా ఆయనకు నిరాశ తప్పలేదు. దీంతో రమణబాబు అధిష్టానం తీరుపై



తీవ్ర అసంతృప్తితో ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. మరో వైపు పిల్లి సత్తిబాబు కూడా ఈ పదవిపైనే ఆశలు పెట్టుకున్నారు. దానికి తగ్గట్టుగా అధిష్టానం వద్ద తన నిర్ణయాన్ని చెప్పుకున్నారు. ఆయన టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గతంలో పని చేసారు. ఆయన భార్య పిల్లి అనంతలక్ష్మి కాకినాడ రూరల్ ఎంఎల్ఏగా ప్రాతినిధ్యం వహించారు. ఈ నేపథ్యంలో సత్తిబాబుకు పార్టీలో ఎంతో ప్రాధాన్యత దక్కేది. కానీ గత కొంతకాలంగా ఆయన చంద్రబాబుకు దూరంగా ఉన్నారు. చంద్రబాబు కూడా సత్తిబాబు తీరుపట్ల కొంత అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తోంది. దీంతో ఈ సారి కూడా ఆశాభంగం కలగడంతో టిడిపి అధిష్టానం పిల్లి కుటుంబాన్ని దాదాపుగా పక్కన పెట్టేసిందనే ప్రచారం జోరుగా సాగుతోంది. మరోవైపు ఇదే పదవి టిడిపి జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తున్న జ్యోతుల నవీన్ కూడా ఆశించారు. ఆయన తండ్రి సీనియర్ నేత జ్యోతుల నెహ్రూ ప్రస్తుతం జగ్గంపేట ఎంఎల్ఏగా పని చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నెహ్రూ కుటుంబానికి ప్రాధాన్యత కల్పించాలని గతంలో ఆ పార్టీ అధిష్టానం కూడా భావించేది. కాకినాడ ఎంపీ స్థానాన్ని నవీన్ ఆశించగా పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించాల్సి వచ్చింది. దీంతో వెనక్కి తగ్గిన నవీన్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవితో సరిపెట్టుకున్నారు. ఇప్పుడు డిసిసిబి ఛైర్మన్ పదవిని కూడా ఆశించిగా నిరాశ తప్పలేదు. ఇప్పటికే కాకినాడ జిల్లాలో కుడా, సివిల్ సప్లై కార్పొరేషన్ వంటి కీలక పదవులన్నీ జనసేనకే కేటాయిస్తుండడంపై టిడిపిలోని పదవులు ఆశిస్తున్న వారంతా అసంతప్తితో ఉన్నారు. ఈ అసంతప్తి జ్వాలలు ఏ స్థాయికి వెళతాయో.. భవిష్యత్తులో ఎటువంటి పరిణామాలకు దారి తీస్తుందనేది చర్చనీయాంశంగా మారింది.

ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి

ప్రజాశక్తి-కాకినాడ

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులను అర్జీదారుడు సంతప్తి చెందే విధంగా నాణ్యతతో సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పిజిఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్‌వివి.సత్యనారాయణ, సిపిఒ త్రినాథ్ ఇతర అధికారులతో కలిసి హాజరై కాకినాడ జిల్లా నలుమూలల నుంచీ వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, పెన్షన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు, రీ సర్వే, ఆక్రమణల తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం వంటి అంశాలకు చెందిన మొత్తం 418 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ అర్జీదారుల అర్జీలు

అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ షాన్ మోహన్ సగిలి

పరిష్కరించేటప్పుడు జిల్లా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి మాత్రమే ఎండార్స్‌మెంట్ వేయాలని ఆయన సూచించారు. సక్రమంగా పరిష్కరించని వాటిని రెండు స్థాయిలలో ఆడిట్ జరిపి మరల రీ ఓపెన్ చేస్తారని అలా ఎక్కువ దరఖాస్తులు రీ ఓపెన్ చేసిన శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన అర్జీదారులు వారి యొక్క అర్జీలు Meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు. అర్జీల నమోదు, వాటి స్థితికి సంబంధించి సమాచారం తెలుసుకోవడానికి 1100కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ తెలిపారు.

విజన్ డాక్యుమెంట్ తయారు చేయాలి

ప్రజాశక్తి-శంఖవరం

రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రతి నియోజకవర్గంలోనూ విజన్ డాక్యుమెంట్ తయారు చేసేలా కార్యచరణ రూపొందించుకోవాలని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు అన్నారు. సోమవారం అన్నవరంలో ప్రత్తిపాడు ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ అధ్యక్షతన నిర్వహించిన నియోజవర్గ మినీ మహానాడులో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ఈ సందర్భంగా యనమల మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం అరాచకాలతో విసుగు చెందిన ప్రజలు టిడిపికి పట్టం కట్టారని, అభివృద్ధి సంక్షేమం కోసం ప్రజలకు అవసరాలు అనుగుణంగా ప్రజా ప్రతినిధులు పనిచేయాలని సూచించారు. తొలుత ఎన్‌టిఆర్ విగ్రహానికి, వరుపుల రాజా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జ్యోతిల నవీన్, ఎంఎల్‌సి పి.రాజశేఖర్, ఆనందబాబు, మహాసేన రాజేష్, మెట్ల రమణబాబు, టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షుడు వెన్నా శివ పర్వత సురేష్, రాజాల చిట్టిబాబు పాల్గొన్నారు.

మినీ మహానాడు కార్యక్రమంలో మాట్లాడుతున్న యనమల

ఉచిత ఫెర్టిలిటీ క్యాంప్ ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేట నీరజ హాస్పిటల్ వద్ద ఉచిత ఫెర్టిలిటీ క్యాంప్‌ను సోమవారం టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ఇటువంటి పరీక్షల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి ఉండేదని, ఈ అవకాశం నీరజ ఆసుపత్రి వద్ద కల్పించడం సంతోషం అన్నారు. అనంతరం ఒయాసిస్ ఫెర్టిలిటీ సైంటిఫిక్ హెడ్, క్లినికల్ ఎంబ్రియాలజిస్ట్ కృష్ణ చైతన్య, రీజినల్ మెడికల్ హెడ్ ప్రీతి ప్రియదర్శిని మాట్లాడుతూ మదర్స్ డేను పురస్కరించుకొని, ఎపి, తెలంగాణవ్యాప్తంగా 30 రోజుల పాటు 30 పట్టణాల్లో 'ఒయాసిస్ జనని యాత్ర' పేరిట ఉచిత మొబైల్ ఫర్టిలిటీ క్యాంప్‌లు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో ఈరోజు మొదటి క్యాంప్ నిర్వహించినట్టు తెలిపారు. మారుమూల ప్రాంతాల వారికి సైతం సంతాన ఉత్పత్తి చికిత్స అందించేందుకు, పిల్లలు పుట్టని దంపతులకు అవగాహన కల్పించేందుకు ఒయాసిస్ ద్వారా ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు.

ఉచిత మొబైల్ క్యాంప్ ప్రారంభిస్తున్న నవీన్

జాతీయ స్థాయి ఉషు పోటీలకు లోవరాజు

ప్రజాశక్తి -కరప

జి.భావవరం గ్రామానికి చెందిన యు.లోవరాజు జాతీయస్థాయి ఉషు ఛాంపియన్‌షిప్ సీనియర్ టోర్నమెంట్ పోటీలకు అర్హత సాధించినట్లు ఉషు జిల్లా సెక్రటరీ ఆర్.సుందరం తెలిపారు. ఈ నెల 12 నుంచి 14 వరకు కర్నూలులో నిర్వహించిన పోటీల్లో లోవరాజు 80 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి.శ్రీనువాస కుమార్, బి.నరసింహారావు, పి.శ్రీనివాస్, జి.బావరం సర్పంచ్ రొక్కాల గణేష్, రామకష్ణ అభినందించారు.

నిరసన తెలుపుతున్న ఇంజనీరింగ్ కార్మికులు

13వ రోజుకు ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - పెద్దాపురం

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొని తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, తమ సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, టెక్నికల్ కార్మికులకు రూ 29,200, నాన్ టెక్నికల్ కార్మికులకు రూ.24,500 వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కార్మికులు సుంకర నాగేశ్వరరావు, కోనాల వెంకటరమణ, బొమ్మన రవికుమార్, తూతిక సాయి, నాళం శివకుమార్, మహాపాతిన పాపారావు, అరుణ్, ఎస్‌కె.బషీర్, సుంకర సత్తిరాజు, జి.నాగేశ్వరరావు, జి.సతీష్, బి.భాస్కర్ రావు, బి.భాస్కర్, పూల ప్రశాంత్, ఒ.సోనియా తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య స్ఫూర్తిని కొనసాగించాలి

దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తిని కొనసాగించాలని పలువురు పిలుపు ఇచ్చారు. ఆయన 40వ వర్ధంతి సందర్భంగా సోమవారం జిల్లావ్యాప్తంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ స్థానిక సుందరయ్య భవన్‌లో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం నగర కమిటీ సభ్యుడు కె.సత్తిరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పివి.రాఘవులు, వర్మ, కర్రి నాగేశ్వరరావు సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జి.బేబీరాణి మాట్లాడారు. సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు, కర్రి నాగేశ్వరరావు, కె.వీరబాబు, వాసంశెట్టి చంద్రరావు, జోగా అప్పారావు, సిహెచ్.రాజ్‌కుమార్, మలకా వెంకటరమణ, దుంపల ప్రసాద్, నాగాబత్తుల సూర్యనారాయణ, ఎం.హరనాథ్, గోవిందరాజులు, వెంకట్రావు, పద్మనాభం, రాణి, భారతి, రామలక్ష్మి, కుమారస్వామి, చిట్టిబాబు, సాహిత్ పాల్గొన్నారు.

కాకినాడ రూరల్ వలసపాకల, సుందరయ్య కాలనీ సిఐటియు కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. సిఐటియు మండల కన్వీనర్ టి.రాజా, ఎ.నీలయ్య, డి.సత్యనారాయణ, బలరాం, రాంబాబు, దుర్గా ప్రసాద్, నూకరాజు, వి.సత్తిబాబు, సల్మాన్ రాజు, సింహాద్రి, త్రిమూర్తులు పాల్గొన్నారు. తూరంగిలో చిట్టిమేను భవానీ, పోలవరపు మంగ, చింతపల్లి అజయ్ కుమార్, జోగా అప్పారావు, చిట్టిమేను ప్రసాద్, బొందల చిన్నా, మునసా శంకరమ్మ, పిల్లి గోవిందమ్మ, ఇళ్ళ దుర్గ, పిల్లి పైడియ్య, గండిమేను పైడియ్య, పెద్దింశెట్టి రామకృష్ణ పాల్గొన్నారు. ఇంద్రపాలెం అల్లూరి సెంటర్‌లో సిహెచ్.విజయకుమార్ అధ్యక్షతన అంకం సుబ్రహ్మణ్యం, వి.చంద్రరావు, చింతపల్లి రమణ, పెద్దింశెట్టి రామకృష్ణ, సాహిత్, రోహిత్, పద్మ నివాళులర్పించారు. తూరంగి అల్లూరి సీతారామరాజు కాలనీలో సభలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కమిడి సత్య శ్రీనివాస్, పెద్దింశెట్టి రామకృష్ణ, జోగా అప్పారావు, కింతాడ నరసింహామూర్తి, అజయ్ కుమారు పాల్గొన్నారు.

పెద్దాపురం స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో నీలపాల సూరిబాబు అధ్యక్షతన నిర్వహించిన సభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు దువ్వా శేష బాబ్జి మాట్లాడారు. సిపిఎం మండల కార్యదర్శి క్రాంతికుమార్, సిరపరపు శ్రీనివాస్, స్నేహ, బి.కృష్ణ, సత్యనారాయణ, నరసింహామూర్తి, రమేష్, మరిడయ్య, పెంటయ్య, కరణం గోవిందు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

కాజులూరు శీలలంక, చేదువాడలో ఎపి కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.రాజశేఖర్, కార్యదర్శి వల్లు రాజబాబు నివాళులర్పించారు. దండంగి సమర్పణ రావు, బుడితి ప్రభాకర్‌రావు, పి.భైరవమూర్తి, మహాలక్ష్మి రావు, పెంకే సూర్యనారాయణ, గంజా అప్పారావు, దంగేటి శ్రీనివాసులు, కురుపూడి భూచక్రం పాల్గొన్నారు.

తాళ్లరేవు సిపిఎం మండల కన్వీనర్ టేకుమూడి ఈశ్వర రావు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు వల్లు రాజబాబు, వడ్డి ఏడుకొండలు, దుప్పి అదృష్టదీపుడు, నేరేడుమిల్లి త్రిమూర్తులు, పాలెపు ఈశ్వరరావు, గంటా దిలీప్ కుమార్, రెడ్డి ప్రసాద్, రచ్చ వెంకటరమణ, చింతపల్లి సాయిబు, చల్లా సంతోష్ కుమార్, అత్తిలి బాబూరావు, సుబ్బరాజు పాల్గొన్నారు.

కాకినాడలో నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

కాకినాడ ఇంద్రపాలెంలో నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

పెద్దాపురంలో నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

కాజులూరులో నివాళులర్పిస్తున్న నాయకులు

తాళ్లరేవులో నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

సమ్మర్ క్యాంపులో కర్ర సాము శిక్షణ

ప్రజాశక్తి - పెద్దాపురం

యాసలపు సూర్యారావు భవనంలో పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిబిరంలో సోమవారం బాల బాలికలకు కర్ర సాములో శిక్షణ ఇచ్చారు. పెద్దాపురం బంగారమ్మ గుడి వీధికి చెందిన సాము గరిడీ గురువు నీలపాల కృష్ణ పర్యవేక్షణలో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆయన మాట్లాడుతూ ఆత్మ సంరక్షణకు సంబంధించి కర్ర సాము ద్వారా ప్రాథమిక అంశాలు ప్రతి ఒక్కరూ చిన్ననాటి నుండి నేర్చుకోవాలన్నారు. కర్ర సాములో మెలకువలు, ఎదుటివారి దాడి చేసినప్పుడు ఆత్మ రక్షణ పద్ధతులు వంటి అంశాలపై శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ శిక్షణలో రొంగల అరుణ్ కుమార్, అమృత, నమ్రత, బంగారం, నాని, అఖిల, సాయి, లలిత, లావణ్య, మనోజ్, వివేక్, సూర్య, కళ, హర్ష, బాషా తదితరులు సేవలు అందించారు.

కర్రసాములో శిక్షణ పొందుతున్న బాల బాలికలు

ఉద్యాన పంటల సాగుకు కార్యాచరణ ప్రణాళిక

ప్రజాశక్తి-కాకినాడ

జిల్లాలో బహువార్షిక ఉద్యాన పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు అవసరమైన కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి బహువార్షిక ఉద్యాన పంటల సాగు (పెరినియల్ క్రాప్స్)పై జిల్లా వ్యవసాయం, ఉద్యాన, డ్వామా, డిఆర్‌డిఎ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని బహువార్షిక ఉద్యాన పంటల సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలు, అవసరమైన కార్యచరణ ప్రణాళిక తయారీపై జిల్లా కలెక్టర్ అధికారులతో చర్చించారు. బహు వార్షిక ఉద్యాన పంటలను సాగు చేయడం ద్వారా రైతుకు ఆర్థికంగా బలం చేకూరుతుందన్నారు. ఆయిల్ పామ్ వంటి బహు వార్షిక పంటలను ప్రోత్సహించడం ద్వారా జిల్లాలో ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం పెంపొందించవచ్చని ఆయన తెలిపారు. జిల్లాలో 10,616 హెక్టార్లలో ఉద్యాన పంటల సాగుకు గాను 6 వేల హెక్టార్లలో ఆయిల్‌పామ్ సాగు చేయడానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ఇందుకు డ్వామా, డిఆర్‌డిఎ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని పని చేయాలన్నారు. ఆయిల్‌పామ్ సాగు చేసే రైతులు తప్పనిసరిగా నీటి గుంతలు (ఫారంపాండ్స్) ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ నీటి గుంతలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఆయిల్‌పామ్ మొక్కలు బలంగా పెరుగుతాయన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఈ నీటి గుంతలు ఏర్పాటుకు అవసరమైన తోడ్పాటు ఇస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్.విజయ్ కుమార్, జిల్లా ఉద్యానశాఖ అధికారి ఎన్.మల్లికార్జున రావు, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, డిఆర్‌డిఎ పీడీ జి.శ్రీనివాసరావు ఇతర ఉద్యానశాఖ అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి

ఫేక్ న్యూస్ వ్యాప్తిపై చర్యలకు వినతి

ప్రజాశక్తి-కాకినాడ

ప్రజాశక్తి స్టాఫ్ రిపోర్టర్ ముమ్మిడి లక్ష్మణ్‌పై అసత్య వార్తలు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎపిడబ్ల్యుజెఫ్ బృందం ఎస్‌పి బిందు మాధవ్‌ను కోరారు. సోమవారం వారు ఎస్‌పిని కలిశారు. లక్ష్మణ్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శిగా కూడా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని, ఇటీవల మట్టి మాఫియా కథనాలు ప్రచురించడంతో కొంతమందికి అది నచ్చక ఫేక్ ఐడిలు క్రియేట్ చేసి లక్ష్మణ్‌పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. దీనిపై ఎస్‌పి మాట్లాడుతూ కేసు పిఠాపురం సిఐకు బదిలీ చేస్తామని, నిందితులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు వాతాడ నవీన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

శతక పద్యాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో సోమవారం వివిధ శతకాల పద్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెచ్ఎం రాళ్లపల్లి వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో వేమన, సుమతి తదితరుల శతక పద్యాలను అర్థవంతంగా పాడి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పద్యాలలోని నీతిని వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు, సింగం బుల్లియ్య, గ్రంథాలయ పాఠకులు బి.అరవింద్, ఎం.రామారావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

జేమ్స్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి-పిఠాపురం

తిరుపతిలో బి.టెక్ విద్యార్థి జేమ్స్‌ను కిడ్నాప్ చేసి చిత్రహింసలు పెట్టి నోట్లో మూత్రం పోసి హత్యాయత్నం చేసిన దుండగలను కఠినంగా శిక్షించాలని కులవివక్ష పోరాట సమితి కాకినాడ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.సురేష్ కుమార్, కె.సింహాచలం సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

కార్టూ'నిజం'

నేరాలు ఘోరాలు

గోదావరిలో యువకుడు మృతి

ప్రజాశక్తి- కొవ్వూరు

సీతంపేట సమీపంలో విజ్జేశ్వరం ఆనకట్ట తొమ్మిదో గేటు వద్ద గోదావరిలో స్థానానికి దిగ్గి నిడదవోలుకు చెందిన గాడి రాకేష్(17) ప్రమాదవశాత్తూ మునిగిపోవడంతో మృతి చెందాడు. ఈ ఘటన సోమవారం చోటు చేసుకుంది. రూరల్ ఎస్ కె.శ్రీహరిరావు తెలిపిన వివరాల మేరకు కిరణ్‌కుమార్‌తో కలిసి రాకేష్ గోదావరి బ్యారేజీకి వెళ్లాడు. కొద్దిసేపు స్నానాలు చేసి ఫోటోలు దిగారు. ఆకస్మికంగా రాకేష్ నీటిలో మునిగి గల్లంతయ్యారు. దీంతో స్థానికులు రాకేష్‌ను వెలికి తీశారు. కొన ఊపిరితో ఉన్న అతన్ని నిడదవోలు ఆసుపత్రికి తరలించారు. వైద్యుల పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. మతుని చిన్నాన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

ఆర్‌టిసి బస్సు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కొత్తపేట

ఆర్‌టిసి బస్సు ఢీ కొట్టిన సంఘటనలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...మండల పరిధిలోని వాడపాలెం గ్రామానికి చెందిన గంధం నాగేశ్వరరావు(37) ఆదివారం రాత్రి కొత్తపేటలో శివాలయంలో బంధువుల వివాహం నిమిత్తం వెళ్లి తిరిగి వస్తుండగా బస్టాండ్ వద్ద అమలాపురం నుంచి రావులపాలెం వైపు వెళుతున్న ఆర్‌టిసి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. అతని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జి.సురేంద్ర తెలిపారు.

గడ్డివాము దగ్ధం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

మండలంలోని నంగవరంలో ఆదివారం అర్ధరాత్రి రైతు శీలం సత్యనారాయణకు చెందిన గడ్డివాము దగ్ధమైంది. సుమారు 6 ఎకరాల గడ్డివాముకు అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారని రైతు సత్యనారాయణ సోమవారం అధికారులకు ఫిర్యాదు చేశారు. మంటలను ముమ్మిడివరం అగ్నిమాపక సిబ్బంది సుమారు మూడు గంటల పాటు శ్రమించి మంటలను అదుపు చేశారు.

భర్తపై కేసు నమోదు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

అదనపు కట్నం కోసం భార్యను వేధిస్తున్న భర్తపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...మండలంలోని వాడపల్లి గ్రామానికి చెందిన పెద్దింటి అనురాధకు అదే గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యంతో 17 సంవత్సరాల క్రితం వివాహం అయింది. వీరికి ఇద్దరు అమ్మాయిలు జన్మించారు. ఇటీవల కాలంలో సుబ్రమణ్యం భార్య అనురాధను పుట్టింటి నుంచి అదనపు కట్నం తేవాలంటూ రోజు మానసికంగా, శారీరకంగా వేధించడంతోపాటు అనురాధను ఇంటి నుండి బయటకు నెట్టేశాడు. సహనం కోల్పోయిన ఆమె సోమవారం స్థానిక స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రామ తెలిపారు.

బైకు చోరీ

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

ఉప్పాడలో పాత్రికేయుని బైకు సోమవారం తెల్లవారుజామున చోరీకి గురైంది. ఉప్పాడలో ఆదివారం రాత్రి తోట శాంతి బైకు పార్క్ చేసిన వివాహ కార్యక్రమంలో పాల్గొని తిరిగి వచ్చి చూడగా బైకు చోరీకి గురైనట్టు గుర్తించారు. దీనిపై కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.

వ్యభిచార గృహం గుట్టు రట్టు

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి గ్రామంలో వ్యభిచార గృహం గుట్టును పోలీసులు రట్టు చేశారు. ముందస్తు సమాచారంతో సోమవారం ఉదయం సుమారు 11 గంటలకు గ్రామంలోని మారుతీ నగర్‌లోని ఒక ఇంట్లో సిఐ నాగేశ్వరనాయక్, ఎస్ఐ సుబ్రహ్మణ్యం, సిబ్బంది కలిసి దాడులు నిర్వహించారు. నిర్వాహకులను, ఇద్దరు మహిళలు, ఒక విటుడును అరెస్టు చేశారు. గోపాలపురం మండలం చిట్యాల గ్రామానికి చెందిన జుట్టా బేబి, దుద్దుకూరు గ్రామానికి చెందిన సిర్రా రవి కలిసి మారుతీ నగర్‌లో ఒక ఇల్లు అద్దెకు తీసుకొన్నారు. మహిళలకు వల వేసి వారిని ఆ ఇంటికి రప్పించి వ్యభిచారం చేయిస్తూ సొమ్ములు చేసుకుంటున్నారని సిఐ తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేశామని బాధిత మహిళలను ఎపి స్టేట్ హోమ్‌కు తరలిస్తామన్నారు.

పేదలకు ఆహారం వడ్డిస్తున్న నవీన్

అన్న క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద సోమవారం నిర్వహించిన అన్న క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం చేశారు. జగ్గంపేట గ్రామానికి చెందిన కొయ్యన రోహిత్ ఆర్థిక సాయంతో నిర్వహించిన ఈ అన్న క్యాంటీన్‌ను టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ప్రారంభించి పేదలకు ఆహారం వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, టిడిపి నాయకులు బద్ది సురేష్, దాపర్తి సీతారామయ్య, డేగల సత్యనారాయణ, మరిశెట్టి గంగ, ఎండి కాజా, కొయ్యన అప్పయమ్మ, కొయ్యన జయ సూర్యనారాయణ, అల్లు సతీష్, అల్లు స్వర్ణ దుర్గ, అల్లు హేత్రిక, ఈగల సత్యవతి పాల్గొన్నారు.

పిజిఆర్‌ఎస్‌లో నాలుగు ఫిర్యాదులు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఆర్‌డిఒ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో సమస్యల పరిష్కారం కోరుతూ నాలుగు అర్జీలు అందాయని ఆర్‌డిఒ కార్యాలయ ఎఒ మాధవరావు తెలిపారు. భూమికి సంబంధించిన సమస్యలపై 3, బోర్‌వెల్‌కు సంబంధించి ఒక అర్జీ వచ్చాయన్నారు. ఈ అర్జీలను సంబంధిత కార్యాలయాలకు పంపించి నిర్ణీత సమయంలో పరిష్కరించి అర్జీదారులకు తెలియజేయాలని ఆదేశించామన్నారు.

ఉపాధి కార్మికులకు దక్కని హామీ

- పనుల వద్ద సౌకర్యాల కొరత
- వేతనాలు చెల్లించక తగ్గుముఖం
- పనికి రాని వారికి మస్తర్లు

చెరువులో పని చేస్తున్న ఉపాధి కూలీలు

ప్రజాశక్తి-జగ్గంపేట

మెట్ట ప్రాంతంలో కూలీలకు ఆధారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం. అటువంటి ఈ పథకంలో కూలీలకు హామీ లేకుండా పోయింది. జగ్గంపేట మండలంలో రోజు వారీ కూలి పని చేసుకునే వారే అధికంగా ఉన్నారు. అందుకోసం ప్రభుత్వం రోజుకు 10 వేల మందికి పని కల్పించాలని ఆదేశించింది. దానికి తగ్గట్టుగా వేతనం కూడా పెంచారు. ఐనా కూలీలు మాత్రం తక్కువగానే హాజరవుతున్నారు. దానికి కారణం చేసిన పనులకు కూలి రాకపోవడమే. సుమారు 8 వారాలుగా వేతన సొమ్ములు రాకపోవడంతో రెక్కాడితే డొక్కాడని కుటుంబాల వారు ఆ వేతనాల కోసం ఎదురుచూపులు చూస్తున్నారు.

మండలంలోని 16 గ్రామపంచాయితీల పరిధిలో ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో చెరువుల్లో పనులు చేస్తున్నారు. మండలంలో సుమారు 13 వేల జాబ్ కార్డులు ఉండగా, రోజుకు 6,200 నుండి 6,600 మంది వరకు కూలీలు పని చేస్తున్నారు. గతంలో కంటే ఇప్పుడు వేతనాలు పెరిగినా కూలీ సొమ్ములు వెంటనే రాకపోవడంతో పనులకు వెనుకంజ వేస్తున్నారు.

పని వద్ద సౌకర్యాల కొరత

వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్నా పనులు చేసే చోట కూలీలకు నీడ, తాగునీరు ఏర్పాటు చేయడం లేదు. చెట్ల నీడలోనే తలదాచుకునే పరిస్థితి ఏర్పడింది. పనిలో గాయపడ్డ వారికి చికిత్స చేసేందుకు ప్రథమ చికిత్స పెట్టెలు ఎక్కడా కానరావడం లేదు. లక్ష్యాల కోసం అధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బందిపై ఒత్తిడి తెస్తున్నారు. ఐనా కూలీలు మాత్రం ఎండలకు భయపడి పనులకు వెళ్ళడం లేదు.

ఏప్రిల్ వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి

గత ఆర్థిక సంవత్సరం మార్చి వరకు ఉపాధి వేతనాలు జమ అయ్యాయి. ఆధార్ కార్డు ఏ ఎకౌంట్‌కు లింక్ అయితే వాటిలో పడుతుంది. ఐతే వారు వేరే ఎకౌంట్లలో చూసుకుని వేతనాలు ఇంకా పడలేదు అంటున్నారు. ఆధార్ లింక్ అయిన ఖాతాల్లో చూసుకోవాలి. వేతనాలు ఏప్రియల్ నెల నుంచి మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి.

- జివి.రమణ కుమార్, ఎపిఒ.

పనికి రాని వారికి మస్తర్లు వేస్తున్నారు

ఉపాధి హామీ పనికి రాని వారికి మస్తర్లు వేస్తున్నారు. దాని వల్ల మాకు వేతనాలు తక్కువ వస్తున్నాయి. ఇప్పుడు కూలి పెరిగినా తక్కువ వస్తోంది. ఇప్పటికీ ఇంకా 8 వారాల కూలి డబ్బులు రావాలి.

- ఉపాధి హామీ కూలీ, రామవరం.

పంటలకు గిట్టుబాటు ధర కోసం ధర్నా

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురంలో ధర్నా చేస్తున్న రైతు కూలీలు

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎపి రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మెయిన్ రోడ్డు వెంకటేశ్వర స్వామి గుడి సెంటర్లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌సిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్నాయన్నారు. రైతులు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి పంటలు పండిస్తే ఆ పంటలకు గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందలేకపోతున్నారన్నారు. ఈ ధర్నాలో వల్లూరి రాజబాబు, టి.సురేష్, పి.సతీష్, రెడ్డి దుర్గాదేవి, కోట వీరబాబు, సుంకర శ్రీను, పి.శ్రీను, బాబూరావు, పిల్లి దుర్గాప్రసాద్, కోట ఈశ్వరరావు, కొట్టేటి ప్రసాద్ పాల్గొన్నారు.

గ్రేడ్ 2 పంచాయతీగా పరిగణించేలా చర్యలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని హసన్‌బాధ గ్రామాన్ని గ్రేడ్ 2 పంచాయితీగా పరిగణించాలని సర్పంచ్ నాగిరెడ్డి సతీష్‌రావు కోరారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్‌ఎస్‌లో కలెక్టర్ మహేష్‌కుమార్‌కు సర్పంచ్ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీల పునర్విభజనలో హసన్ భాద గ్రామాన్ని గ్రేడ్-2 పంచాయతీలో జనాభా ప్రాతిపదికన అప్‌గ్రేడ్‌కు కేవలం 13 మంది తక్కువగా ఉందని, 2011 జనాభా లెక్కల ప్రకారం తక్కువ ఉందని ప్రస్తుతం లెక్కల ప్రకారం 2000పైగా జనాభా ఉందని వివరించారు.

సుబ్రహ్మణ్యం మృతి తీరని లోటు

ప్రజాశక్తి-పిఠాపురం

మండలంలోని మల్లం గ్రామానికి చెందిన టిడిపి దళిత నాయకుడు ఎద్దు సుబ్రహ్మణ్యం రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పార్టీకి తీరని లోటని మాజీ ఎంఎల్ఎ, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎస్‌విఎస్ఎన్.వర్మ అన్నారు. సోమవారం సుబ్రహ్మణ్యం భౌతిక కాయానికి పార్టీ జెండా కప్పి ఆయన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ టిడిపికి చెందిన సీనియర్ దళిత నాయకుడు ఎద్దు సుబ్రహ్మణ్యం మరణించడం భాధకారమన్నారు. ఆయన వెంట మడికి సన్యాసిరావు, సకుమళ్ల గంగాధర్, అడ్డగర్ల శివ పాల్గొన్నారు.

కళజాతా ద్వారా ఎయిడ్స్‌పై అవగాహన

ప్రజాశక్తి-జగ్గంపేట

స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద సోమవారం వైద్య ఆరోగ్య శాఖ, శాస్ స్వచంద సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన కళజాతా నిర్వహించారు. హెచ్‌ఐవి అనేది అంటు వ్యాధి కాదని వివరించారు. ఇది దీర్ఘకాల వ్యాధి అని, మందులు వాడుతూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాస్ సిబ్బంది పాల్గొన్నారు.

పిజిఆర్‌ఎస్‌కు 49 అర్జీలు

ప్రజాశక్తి-పిఠాపురం

స్థానిక పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్‌ఎస్‌లో పాడా పిడీ ఎ.చైత్ర వర్షిణి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిజిఆర్‌ఎస్ కార్యక్రమంలో వివిధ అంశాలపై 49 అర్జీలు అందాయన్నారు. ఇందులో రెవెన్యూ-13, మున్సిపాలిటీ-25, ఇతరాలపై-11 వచ్చాయని తెలిపారు. ఈ అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డ్వామా ఏపీడీ వసంత మాధవి, పిఠాపురం కమిషనర్ కనకారావు, తహశీల్దార్ గోపాలకృష్ణ పాల్గొన్నారు.

కార్మికులకు టీషర్ట్‌లు పంపిణీ చేస్తున్న చిన్నయ్యదొర

ఆటో కార్మికులకు టీ షర్ట్‌ల పంపిణీ

ప్రజాశక్తి- సామర్లకోట

గొరక పూడి చక్రధర్ రావు 15వ వర్ధంతి సందర్భంగా ఆయన తనయుడు భారతమాత సేవా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ గొరకపూడి చిన్నయ్యదొర సోమవారం ఆటో కార్మికులకు టీషర్ట్‌లు పంపిణీ చేశారు. స్థానిక సంపెంగ తోటలోని జిసి అపార్ట్మెంట్ వద్ద భారత్ మాత సేవ పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు చిన్నయ్యదొర ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చక్రధరరావు విగ్రహనికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పుప్పాల నాగ గోవిందు, జానీ మోజెస్, నాయకులు అడబాల వీరభద్రరావు, వల్లూరి బుల్లియ్య, ఆటో స్టాండ్ అధ్యక్షుడు డొంకిన సోమేశ్వరరావు పాల్గొన్నారు.

యానాం వార్తలు

మత్స్యకార వృద్ధులకు పింఛన్ల మంజూరు

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజకవర్గ పరిధిలో వృద్ధులైన మత్స్యకారులు 278 మందికి నూతనంగా వృద్ధాప్య పింఛన్లు మంజూరయినట్లు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మంజూరైన పింఛన్లకు సంబంధించి దవపత్రాలను ఈ నెల 21న అందజేయనున్నట్లు తెలిపారు. మత్స్యకారులకు కొత్తగా పింఛన్లు గూర్చి తాను పుదుచ్చేరి ప్రభుత్వ మత్స్యశాఖ ఉన్నతాధికారుల దృష్టికి అనేక సార్లు తీసుకువెళ్లి మంజూరు చేయించినట్లు తెలిపారు.

సివిల్స్ కోచింగ్‌కు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ఆది ద్రావిడార్ అండ్ షెడ్యూల్డు ట్రైబ్స్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (పిఎడిఎస్టిడిసి) ఆధ్వర్యంలో ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు సివిల్ సర్వీసెస్-2026 పరీక్షకు ఉచిత కోచింగ్‌కు సంబంధించి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరికి చెందిన ఎస్‌సి, ఎస్‌టిలై ఉండాలని, 35 ఏళ్లకు మించకుండా, ఎస్ఎస్‌సి ఉన్నతవిద్యను పుదుచ్చేరిలో అభ్యసించిన వారై ఉండాలని సూచించారు. అభ్యర్థులకు ప్రవేశ పరీక్షలు నిర్వహించి అందులో వచ్చిన మార్కుల ఆధారంగా ఉచిత కోచింగ్‌కు ఎంపిక ఉంటుందన్నారు. దరఖాస్తులను 'పివై.జిఒవి.ఇన్' వెబ్‌సైట్ ద్వారా డౌన్లోడ్ చేసుకొని పూర్తి చేసి యానాం పాడ్కో ఆఫీసులో అందజేయాలని కోరారు.

వైసిపి కార్యకర్తలందరికీ సముచిత స్థానం

ప్రజాశక్తి-పిఠాపురం

వైసిపిలో కష్టపడి పని చేస్తున్న ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వంగా గీత అన్నారు. నియోజకవర్గంలో అన్ని అనుబంధ విభాగ కమిటీల్లో పార్టీ కోసం కష్ట పడ్డ కార్యకర్తలకు పెద్దపీట వేసినట్లు తెలిపారు. పార్టీ ఎప్పుడూ ప్రజలకు చేరువగా ఉండే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నామని, కార్యకర్తలకు అన్ని విధాలుగా పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వైసిపి కార్యకర్తలపై కక్షపూరితంగా వ్యవహరిస్తోందన్నారు.

నేడు రక్తదాన శిబిరం ఏర్పాటు

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

తలసేమియా చిన్నారుల కోసం రక్త దాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేయనున్నట్లు తహశీల్దారు జి.చిన్నారావు సోమవారం తెలిపారు. మంగళవారం ఉదయం 9 గంటలకు సురక్ష ప్యాలెస్‌లో నిర్వహించే రక్తదాన శిబిరానికి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక ఇతర దాతలు పాల్గొని రక్తదానం చేయాల్సిందిగా కోరారు. రక్తదానం చేసేవారు ముందుగా తహశీల్దారు 9154247464, ఎంపిడిఒ 9441013090 నెంబర్లకు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని తెలిపారు.

మాదిగ కార్పొరేషన్ ద్వారా లబ్ధి

ప్రజాశక్తి - సామర్లకోట

మాదిగ కార్పొరేషన్ ద్వారా ప్రజలకు లబ్ధి చేకూర్చేందుకు తనవంతు కృషి చేస్తానని కార్పొరేషన్ డైరెక్టర్ వల్లూరి రాజా అన్నారు. సోమవారం సామర్లకోటలో మాదిగ ఆత్మగౌరవ రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు వల్లూరి నాని మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాజా మాట్లాడుతూ తనకు ఈ పదవిని ఇచ్చేందుకు కృషి చేసిన కాకినాడ రూరల్ ఎంఎల్ఎ పంతం నానాజీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు రాజా కృతజ్ఞతలు తెలిపారు.

అసభ్యకర పోస్టులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - కాకినాడ

అసత్య ఆరోపణలు చేస్తూ సామాజిక మాధ్యమాల్లో అసభ్యకరంగా పోస్టులు పెడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎపిడబ్ల్యూజెఎఫ్ నాయకులు ఎస్‌పి బిందుమాధవన్ కోరారు. ఈ మేరకు సోమవారం ఫిర్యాదును అందించారు. ఎపిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు వాతాడ నవీన్‌రాజు మాట్లాడుతూ మట్టి మాఫియాపై కథనాలు ప్రచురించిన ప్రజాశక్తి ప్రతినిధిపై కొంత మంది ఫేక్ ఐడిలతో అసత్య ఆరోపణలు చేస్తూ అసభ్య పదజాలం వాడుతూ ఫేస్‌బుక్‌లో పోస్టులు పెడుతున్నారన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. విప్లవ ఠాగూర్, యద్భావం తద్భవతి అనే పేరుతో పోస్టింగులు పెడుతున్నారన్నారు. దీనిపై ఎస్‌పి స్పంచారు. ఫిర్యాదును పిఠాపురం సీఐకి బదిలీ చేస్తానని తెలిపారు. అలాగే పిఠాపురం పోలీస్ స్టేషన్‌లోనూ విలేకర్లతో కలిసి ఫిర్యాదు చేశారు.

అన్న క్యాంటీన్ నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - కొత్తపేట

కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డులో రూ.50 లక్షల అంచనా విలువతో నిర్మించనున్న అన్న క్యాంటీన్‌కు ఎంఎల్ఎ బండారు సత్యానంద రావు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్ల ద్వారా పేద ప్రజలకు ప్రభుత్వం భోజనం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాసరావు, బూసి భాస్కరరావు, ధర్నాల రామకృష్ణ, ముత్యాల బాబ్జి, రెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బుర్రకథ ద్వారా ఎయిడ్స్‌పై అవగాహన

ప్రజాశక్తి - రామచంద్రపురం

హెచ్‌ఐవి, ఎయిడ్స్‌పై ప్రజలకు అవగా హన కల్పించేందుకు బుర్రకథ కళాకారులు సోమవారం రామచంద్రపురం మండలం లోని తోటపేటలో వీధి నాటకం ప్రదర్శించారు. కళాజాతాలతో ప్రజలను చైతన్యం చేసేందుకు వీధి నాటకాలు ఎంతో ఉపయోగపడతాయని బుర్రకథ కళాకారుడు వేమవరపు రాంబాబు తెలిపారు. వీధి నాటకంలో హెచ్‌ఐవి వ్యాధి ఎలా వ్యాపిస్తుంది? ఎయిడ్స్ కంట్రోల్‌కు తీసుకోవలసిన జాగ్రత్తలు, వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్ష చూపరాదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగాజి, కార్యదర్శి మణికంఠ, ఎఎన్ఎం సుబ్బలక్ష్మి, ఆశ వర్కర్ సుభాషిని, గ్రామస్తులు పాల్గొన్నారు.

వెంకన్నకు బంగారు పంచ పాత్రలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వర స్వామికి సోమవారం కొత్తపేటకు చెందిన మంతెన వెంకట సూర్యసుబ్బరాజు, కుటుంబ సభ్యులు 209 గ్రాముల ఐదు బంగార పంచపాత్రలు, 318 గ్రాముల వెండి కంచం ఆలయ డిసి నల్లం సూర్య చక్రధరరావుకు అందజేశారు. వీరికి ముందుగా ఆలయ అధికారులు అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలు, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలంలోని అంగర 33/11 కె.వి సబ్ స్టేషన్‌లో కొత్త బ్రేకర్లు ఏర్పాటు చేసేందుకు మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఎపిఇపిడిసిఎల్ ఇఇ కె.రత్నాలరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సబ్ స్టేషన్ పరిధిలోని కపిలేశ్వరపురం, అంగర, టేకి, మాచర మట్టలు, శ్రీరామపురం, వెదురుమూడి, పడమరఖండ్రిక, కాలేరు, సుభద్రాపురం, నల్లూరు, నేలటూరు, వల్లూరు గ్రామాల్లో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, కావున వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఉప్పునీటి సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

పంట పొలాలను నాశనం చేస్తున్న ఉప్పునీటి సమస్యను పరిష్కరించాలని మండలంలోని పేరూరు గ్రామానికి చెందిన పలువురు రైతులు కోరారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన పిజిఆర్‌ఎస్‌లో రైతులు ఉప్పు నీటి సమస్యను పరిష్కరించాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గ్రామ ఆయకట్టుకు సంబంధించిన కుమ్మరి కాలువకు ఉన్న లాకులు మరమ్మతులకు గురికావడంతో ఖరీఫ్, రబీ సమయంలో వరిచేలను ఉప్పు నీరు తాకుతుందన్నారు. సుమారు 100 ఎకరాల వరిచేలు ఉప్పు నీరు ముంపుతో నాశనం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కుమ్మరి కాలువ లాకులకు తక్షణమే మరమ్మతులు చేయించాలని, కుమ్మరి కాలవ, మేక కాలువ వంతేన నుంచి గంట వారి తూము వరకు మురుగు కాలువలోని గుర్రపు డెక్కను తొలగించాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ అధ్యక్షులు, పేరూరు పంచాయతీ వార్డు సభ్యులు డేగల వెంకటరమణ, దూనబోయిన గణేశ్వరరావు, జల్లి శ్రీను, రైతులు వెంకటరమణ, నరేంద్ల సత్యనారాయణ, దూనబోయిన ఫణేంద్ర, అడప బంగారయ్య, జల్లి సత్యం, జల్లి నాగేశ్వరరావు, కడలి వెంకటరావు, చింతపల్లి బేతాళ స్వామి, ముత్తబత్తుల రాజు పాల్గొన్నారు. .

ఐదు రోజుల యోగా శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - అమలాపురం

అంతర్జాతీయ యోగా డే సందర్భంగా ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు మండల, గ్రామ, వార్డు స్థాయిల్లో ఐదు రోజుల పాటు యోగ శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కె.విజయానంద్, ఇతర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూప్ విధి విధానాలు, అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని నెలరోజులపాటు యోగా కార్యక్రమాల నిర్వహణ, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్, దీపం-2 సబ్సిడీ రాయితీలు చెల్లింపు అంశాలపై ప్రజా సంతృప్తి స్థాయిలు, మరుగుదొడ్ల నిర్మాణం వంటి అంశాలపై సమీక్షించారు.

అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు

-వేసవికి చెక్ పెట్టిన వానలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

మే నెలలో విపరీతంగా కాస్తున్న ఎండలకు ప్రస్తుతం కురుస్తున్న అల్పపీడన వర్షాలు వేసవి తాపానికి చెక్ పెట్టాయి. వేసవిలో ఏర్పడుతున్న అల్పపీడనం తోడు నైరుతీ రుతుపవనాలు ప్రవేశిస్తున్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. గత వారంలో శుక్ర, శనివారం, ఆదివారం వరకు కాస్త తెరిపిచ్చినప్పటికీ సోమవారం ఉదయం నుంచి వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. 36 నుంచి 38 డిగ్రీలు నమోదవుతున్న ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా కురిసిన భారీ వర్షానికి 28 డిగ్రీలకు చేరుకున్నాయి. మరో నాలుగు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించడంతో చల్లబడిన వాతావరణంతో సామాన్యులు ముఖ్యంగా వృద్ధులు, పసిపిల్లలు సేద తీరారు. మరోవైపు భారీ వర్షాలతో దాళ్వా ధాన్యాన్ని ఎగుమతులు చేసుకునేందుకు రైతులు అగచాట్లు పడుతున్నారు. పంట పొలాల నుంచి ధాన్యాన్ని బయటకు తీసుకువచ్చి వాహనాలపై ఎగుమతి చేయడం అకాల వర్షాలతో ఆటంకం ఏర్పడింది. ఇప్పటికే పంట పొలాల్లో సుమారు 50 శాతం ధాన్యం అమ్మకానికి సిద్ధంగా ఉంది. అయితే ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఎగుమతులకు అంతరాయం ఏర్పడడంతో పాటు ధాన్యం తడిసిపోయి రైతులు ఇక్కట్లకు గురవుతున్నారు. సోమవారం కురిసిన భారీ వర్షానికి ఎగుమతులు కూడా ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. మొత్తం మీద భారీ వర్షాలతో మారిన వాతావరణం ప్రజలకు సేదతీరుస్తుండగా, రైతులకు పంట అమ్ముకునేందుకు వీలు లేక ఇబ్బందులకు గురవుతున్నారు.

ఎస్‌సిలు అధికంగా ఉండే గ్రామాలపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - అమలాపురం

ఎస్‌సిలు 50 శాతం పైబడి ఉన్న గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా అధికారులు దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ నుంచి జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఎంపిడిఒలతో ఆన్‌లైన్ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడారు. పిఎం ఆదర్శ గ్రామ యోజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు. షెడ్యూ ల్డ్ కులాల జనాభా 50 శాతం ఎక్కువ కంటే ఉన్న గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి చేయడమే ఈ పథకం లక్ష్యమని అన్నారు. ఎంపిక చేసిన గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజల కనీస అవసరాలు పూర్తిగా తీర్చేందుకు ఈ పథకం దోహదం చేస్తుందన్నారు. సంస్థాగత మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంతోపాటుగా సామాజిక ఆర్థిక అసమానతలను తగ్గించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమన్వయం చేయడం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. భారత్ నిర్మాణ్, పిఎం గ్రామ్ సడక్ యోజన, సర్వ శిక్షా అభియాన్, గ్రామీణ ఉపాధి హామీ చట్టం వంటి పథకాలను ఈ గ్రామాల్లో సమర్థవంతంగా అమలు చేస్తారన్నారు షెడ్యూల్డ్ కులాల జనాభా ఎక్కువగా ఉన్న గ్రామాలను కోనసీమ జిల్లాలో 55 గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 34 గ్రామాల కార్యాచరణ ప్రణాళికలు ఎంపిడిఒలు సమర్పించారని, మిగిలిన గ్రామాల అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి సమర్పించాలని ఆదేశించారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం, రవాణా, విద్యుత్, గృహ నిర్మాణం వంటి ప్రాథమిక సదుపాయాలను మెరుగుపరచడంపై దృష్టి పెట్టాలన్నారు. సామాజిక భద్రత, జీవనోపాధి, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక చేరిక డిజిటలైజేషన్ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గ్రామాల్లోని ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి, సామాజిక సమానత్వాన్ని సాధించడానికి ఈ పథకం ఉపకరిస్తుందని ఆయన వివరించారు.

టి.సి.పోయినది

తూర్పుగోదావరి జిల్లా, నిడదవోలు మండలం, తిమ్మరాజుపాలెం గ్రామానికి చెందిన **మల్లిపూడి సుశీల, తండ్రి: దుర్గారావు** ఇంటర్మీడియట్ టి.సి.పోయినది. దొరికినవారు ఇచ్చినచో తగిన బహుమతి ఇవ్వబడును. సెల్: **77022 74929**

కైకరపు సత్యనారాయణ
అడ్వకేట్, సుబ్బరాజుపేట,
నిడదవోలు, సెల్:**98481 75289**

డాక్యుమెంట్లు పడిపోయినవి

తూర్పుగోదావరి జిల్లా, గోకవరం మండలం, గోకవరం గ్రామానికి చెందిన అట్లా వెంకటలక్ష్మి W/o. అట్లా వెంకటేశ్వరరావు (వెంకటరావు), S/o. గోవిందు, 3-48 వాసుదేవా వీధి, గోకవరం గ్రామం, మండలం. మా ఇంటి దగ్గర నుండి గోకవరం సెంటర్‌కి జిరాక్స్ నిమిత్తం వస్తుండగా మార్గ మధ్యలో పడిపోయాయి. డాక్యుమెంట్ నెంబర్ 917/1987 పడిపోయినవి. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నెంబరు తెలుపగలరు.

ఫోన్: 846504 0746

పాస్‌పోర్టు పోయినది

కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, వేట్లపాలెం, హరిజనపేట, గూడపర్తి గ్రామము, డోర్ నెం. 21-97 నివాసి అయిన ఏలేటి దుర్గా భవాని అను నేను వేట్లపాలెం నుండి సామర్లకోట వస్తుండగా రైల్వే ఓవర్ బ్రిడ్జిపై ది. 09-05-2025వ తేదీన మార్గ మధ్యలో నా పాస్‌పోర్టు పోయినది. నా పాస్‌పోర్టు నెంబర్ **డబ్ల్యూ 2907400.** కావున ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరని కోరుచున్నాను.

ఏలేటి దుర్గా భవాని
W/o. వీరబాబు, డోర్ నెం. 21-97,
హరిజనపేట, గూడపర్తి
వేట్లపాలెం - 533434, సామర్లకోట మండలం
కాకినాడ జిల్లా, సెల్: 8790797623

దస్తావేజులు పోయినవి

తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి మండలం, అనపర్తి గ్రామం, డోర్ నెం. 8-14 రు కాపురస్తులు కర్రి వెంకట కృష్ణారెడ్డి (లేటు) గారి భార్య కర్రి మణి అనే మహాలక్ష్మి అనువారికి రౌతులపూడి మండలం, ఎస్.అగ్రహారం పంచాయతీలో చేరిన బిళ్లవాక రెవెన్యూ గ్రామం తాలూకు సర్వే నెంబర్లు 59, 60-2, 64-1 మరియు 80 కి సంబంధించిన 15-65 1/2ట్లు సంబంధించిన దస్తావేజు నెంబర్లు 3470, 3471/ 3-12-2016 గా గల దఖలు దస్తావేజులు మరియు 39/23-7-2018 వీలునామా మరియు 3184/26-12-2001, 204/26-9-2001 క్రయ దస్తావేజులు తుని సబ్‌రిజిస్ట్రారు వారి ఆఫీసు వద్ద పోయినవి. ఈ దస్తావేజులు ఎవరికైనా దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కి తెలియజేయగలరు.

కర్రి మణి అనే మహాలక్ష్మి
W/o. లేటు వెంకట కృష్ణారెడ్డి
అనపర్తి గ్రామం అనపర్తి మండలం
తూ॥గో॥జిల్లా, సెల్: 9849914685